క్లుప్తంగా

నంది అవార్డు గ్రహీతకు సన్మానం



తిమ్మారెడ్డిపల్లిలో బాలకృష్ణాచారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

కొండపాక(గజ్వేల్): మండలంలోని తిమ్మారెడ్డి పల్లికి చెందిన బూర్గోజు బాలకృష్ణాచారి నంది అవార్డు అందుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. బాలకృష్ణాచారి వందలాది వివాహాలు, గృహ ప్రవేశాలు, వాస్తు తదితర కార్యక్రమాలు చేయడంతో ఇటీవల వరంగల్ ఎన్జీవో భవన్‌లో తెలుగు వెలుగు సాహితీ అకాడమీ జాతీయ కోఆర్డినేటర్లు మోహన్‌రావు, రాజ్‌కుమార్‌చారి చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మల్లమారి రవీందర్, బూర్గోజు బాలబ్రహ్మం, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కుటుంబాల్లో వందలాది వివాహాలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు సున్నం భాస్కర్, మల్లేశం, రాములు, దర్గయ్య, రాజయ్య, కోల స్వామి, గాండ్ల కనక సేనా, నర్సిహారెడ్డి, సుభాష్, ప్రభాకర్, ఎల్లుపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

గడువు పొడిగింపు

గజ్వేల్‌రూరల్: మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకారానికి మార్చి 2 వరకు గడువు పొడగించినట్లు గజ్వేల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి ఆదివారం తెలిపారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల తెలంగాణ మోడల్‌స్కూల్‌లో 6వ తరగతిలో వంద సీట్లు, 7 నుంచి 10వ తరగతుల్లోని ఖాళీ సీట్లను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జనరల్ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతర విద్యార్థులు రూ.125 రుసుము చెల్లించి మార్చి 2లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 6వ తరగతిలో ప్రవేశం కోసం ఏప్రిల్ 7న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. హాల్‌టికెట్లను ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మోడల్‌స్కూల్ వెబ్‌సైట్ htthttp://elanganams.cgg. gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు

సిద్దిపేటఅర్బన్: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పట్టుకొని, డ్రైవర్‌పై త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివకాలె ఇలా ఉన్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, త్రీటౌన్ పోలీసులు పొన్నాల శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. కరీంనగర్ లోయర్ మానేర్ డ్యామ్ నుంచి ఇసుకను లోడ్ చేసుకొని హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. డ్రైవర్ వేలూరు కల్యాణ్‌పై త్రీటౌన్ ఏఎస్సై శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.


మాజీ సర్పంచ్ అభినందన సభ



రాజయ్యను అభినందిస్తున్న గ్రామస్తులు

దుబ్బాకటౌన్: భూంపల్లి–అక్బర్‌పేట మండలం చిట్టాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పోతనక రాజయ్యను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అభినందన సభ ఏర్పాటు చేయడంపై మాజీ సర్పంచ్ భావోద్వేగం చెందారు. తాను బతికున్నంత వరకు చిట్టాపూర్ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు.

ఘనంగా మహారుద్రాభిషేకం



మహారుద్రాభిషేకం చేస్తున్న కరస్పాండెంట్ ప్రకాష్‌రాజు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలోని సత్యసాయి గురుకుల విద్యాలయంలో ఆదివారం మహారుద్రబిషేకం, మహారుద్ర యజ్ఞం వైభవంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల 17వ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, కరస్పాండెంట్ ప్రకాశ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం లక్ష్యంగా..

ఇంటి పన్ను వసూలుకు చర్యలు

- దుబ్బాక మున్సిపాలిటీలో రూ.1.5 కోట్లు వసూలు
- మార్చి చివరినాటికి పూర్తి చేయాలని ఆదేశం
- బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ

మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నుల వసూలుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 53 శాతం వసూలు చేశారు. 2024 మార్చి చివరినాటికి వంద శాతం వసూలు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత, దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ఆదేశించారు. చెల్లించే పన్నులతో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందని సిబ్బంది ఇంటింటికి తిరిగి ఇంటి యజమానులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలో విలీన గ్రామాలైన చెల్లాపూర్, దుంపలపల్లి, ధర్మాజీపేట, లచ్చపేట, చెర్వాపూర్‌తోపాటు దుబ్బాకను కలుపుకుని మొత్తం 6,038 ఇళ్లు ఉన్నాయి. 2023–24 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు రూ.1.5 కోట్ల పన్నులు వసూలు చేశారు. ఇంకా రూ.94 లక్షలు వసూలు చేయాల్సి ఉంది. వాటిని మార్చిలోగా వసూలు చేయడానికి మున్సిపల్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఇప్పటి వరకు 53 శాతం పన్నులు వసూలయ్యాయి.

రెడ్ నోటీసులు

మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేస్తున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. అప్పటికీ వారు స్పందిచకపోతే చట్టరీత్యా వారి ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇంటి పన్నులు చెల్లించి ప్రజలు సహకరించాలని కోరుతున్నారు.



దుబ్బాక మున్సిపల్ కార్యాలయం



పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

సమష్టి కృషితో సాధిస్తాం



మున్సిపల్ పరిధిలో వంద శాతం పన్నులు వసూలు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. మున్సిపల్ సిబ్బంది, పాలక వర్గం సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుంది. ప్రజల్లో పన్ను చెల్లింపులపై అవగాహన పెరిగింది. ఈ ఏడాది పన్నుల వసూలు ప్రక్రియ పూర్తి చేస్తాం. వంద శాతం పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నాం. – **రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్, దుబ్బాక**

ప్రజలు సహకరించాలి



దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి. వారి సహకారం చాలా అవసరం. ఇంటి పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించాలి. అలాగే పన్నులు చెల్లించే సమయంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

– గన్నె వనిత, మున్సిపల్ చైర్‌పర్సన్, దుబ్బాక

ఘనంగా కైలాస గౌరీమాత సామూహిక వ్రతం

హాజరైన దుబ్బాక ప్రథమ శ్రేణి న్యాయమూర్తి తరుణి

దుబ్బాక: లలిత సేవా సమితి ఆధ్వర్యంలో దుబ్బాక ఆర్యవైశ్య భవనంలో కైలాస గౌరీ మాత సామూహిక వ్రతం ఆదివారం కన్నుల పండువగా సాగింది. వేద పండితులు వేలేటి జయరామశర్మ, రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 25 కిలోల పసుపు, 25 కిలోల కుంకుమతో 21 దంపతులు ఈ వ్రతం ఆచరించారు. అమ్మవారికి కుంకుమార్చన, పాలతో అభిషేకం చేశారు. 400 మందికి పైగా మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. గౌరీ మాత వ్రతానికి దుబ్బాక ప్రథమ శ్రేణి న్యాయమూర్తి తరుణి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితుడు జయరామ శర్మ మాట్లాడుతూ కుటుంబ కలహాలు తొలగి సుఖ సంతోషాలతో ముందుకు సాగడానికి, సంతాన లేమి సమస్యలు దూరం కావడానికి ఈ వ్రతం ఆచరిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రభాకర్, బాలమణి, చింత రాజు, స్వరూప , బొమ్మెర నాగభూషణం, మాలతి, శ్రీనివాస్ రాజేశ్వరీ, నల్ల అంజయ్య, కళావతి, సుభాష్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



కైలాస గౌరీ మాతకు పూజ చేస్తున్న దంపతులు

వనమాలి విజయోత్సవం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న 16 క్లబ్‌ల సేవలను తెలుపుతూ వనమాలి విజయోత్సవ కార్యక్రమం తలపెట్టామని అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సోమ వనజ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. అలయన్స్ క్లబ్ స్వదేశీ క్లబ్ అని, పేద ఆడపిల్లల వివాహాలు జరిపించామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైన్స్ క్విజ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. తమ పరిధిలోని 16 క్లబ్బులు చేసిన సేవలను అభినందిస్తూ ఈనెల 27న పట్టణంలోని దేవీ గార్డెన్‌లో ఉదయం 9 గంటలకు నిర్వహించే వనమాలి విజయోత్సవంలో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి జాతీయ స్థాయి అలయన్స్ క్లబ్ ప్రతినిధులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆత్మరాములు, వైకుంఠం, అంతయ్య, ఆంజనేయులు, శివకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వనజ

ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా

ములుగు(గజ్వేల్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ములుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. మండల కేంద్రమైన ములుగులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 నుంచి రూ.10 లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. త్వరలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేద మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయనున్నామని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ కర్తవ్యమన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విధంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి రెండు గ్యారంటీలను అమలు చేశారని కొనియాడారు. సమావేశంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సహిమొద్దీన్, కాంగ్రెస్ నాయకులు కనకరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గుప్త

భార్య హత్య కేసులో భర్త రిమాండ్

వర్గల్(గజ్వేల్): భార్యను హత్య చేసిన భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గౌరారం సర్కిల్ కార్యాలయంలో ఎస్సై శివకుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. వర్గల్ మండలం తున్కిఖాల్సా గ్రామానికి చెందిన కొండగల్ల కృష్ణ తాగుడుకు బానిసయ్యాడు. గురువారం రాత్రి భార్య నాగమణితో కూలీ డబ్బుల కోసం గొడవపడ్డాడు. డబ్బులు ఇవ్వకపోవడంతో కోపంతో దారుణంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం డబ్బులు తీసుకుని పారిపోయాడు. కృష్ణను అదుపులోకి తీసుకొని విచారించగా హత్యచేసినట్లు అంగీకరించాడని, నిందితుడి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

ప్రమాదవశాత్తు..

కొండపాక(గజ్వేల్): ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రక్కన ఉన్న కాలువలోపడి ఐస్‌క్రీం వ్యాపారి మృతి చెందాడని కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కుకునూరుపల్లి ఎన్టీఆర్ కాలనీకి చెందిన వద్ది భూదయ్య(55) బైక్‌పై గ్రామాల్లో తిరుగుతూ ఐస్‌క్రీం అమ్ముతుంటాడు. ఈ క్రమంలో శనివారం కొండపోచమ్మ తల్లి దేవాలయం వద్ద ఐస్‌క్రీం అమ్మేందుకు వెళ్లాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో ఆదివారం కుటుంబ సభ్యులు కుకునూరుపల్లి నుంచి కొండ పోచమ్మ తల్లి దేవాలయం వెళ్లేదారిలో గాలించారు. చిన్నకిష్టాపూర్ శివారు కొళ్ల ఫారం సమీప రోడ్డు ప్రక్కన కాలువలో విగతజీవిగా కనిపించాడు. మృతుడి కుమారుడు కరుణాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



భూదయ్య మృతదేహం

ఘనంగా మహంకాళి దేవాలయ వార్షికోత్సవం

దుబ్బాకరూరల్: మండలంలోని రఘోత్తంపల్లి గ్రామ మహంకాళి దేవాలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకున్నవారిలో రెడ్డి సంఘం అధ్యక్షుడు భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కోశాధికారి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

పాదయాత్రను జయప్రదం చేయండి

హుస్నాబాద్: హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రం నుంచి ఈనెల 26వ తేదీన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిర్వహించే ప్రజాహిత పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించేందుకే బండి సంజయ్ ఈనెల 26, 27, 28, మార్చి 1 వరకు ప్రజాహిత పాదయాత్ర చేపట్టారన్నారు. దేశంలో మోదీ నాయకత్వంలో బీజేపీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బండి సంజయ్‌ని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బండి సంజయ్‌ని ఎంపీగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ వేణుగోపాల్ రావు, బీజేపీ హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, రామంచ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం లారీ బోల్తా

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పందిల్ల శివారులో ఆదివారం రాత్రి సివిల్ సప్లయ్ బియ్యం లారీ బోల్తా పడింది. సిద్దిపేట నుంచి కాజీపేట గోదాముకు బియ్యం తరలిస్తున్న క్రమంలో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు.

పూజారి ఫిర్యాదు

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయ పూజారిపై విమర్శలతో కూడిన కరపత్రాలను ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు బెజ్జంకిలో పంపిణీ చేశారు. పూజారిని అవమానించే విధంగా పదజాలం ఉండటంతో స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనిపై ఆలయ పూజారి మధుసూదనాచారి బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

హుండీ లెక్కింపు

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో సమ్మక్క సారలమ్మ జాతర జరిగింది. భక్తులు సమర్పించిన కానుకల హుండీని ఆదివారం లెక్కించారు. మొత్తం రూ.2.18 లక్షల ఆదాయం వచ్చినట్లు జాతర కమిటీ చైర్మన్ పెండ్యాల వెంకటస్వామి తెలిపారు. ఇందులో రూ.1,64000 హుండీ ద్వారా, రూ.54 వేలు జాతర టెండర్ ద్వారా వచ్చినట్లు వెల్లడించారు.

ఐదు తరాల అనుబంధం



ఐదు తరాల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

చిన్నకోడూరు (సిద్దిపేట): ఉమ్మడి కుటుంబాలు ప్రశ్నార్థకమైన నేపథ్యంలో ఐదు తరాల చెదరని అనుబంధం అద్భుతమే. ఈ దృశ్యం ఆదివారం చిన్నకోడూరులో ఆవిష్కృతమైంది. ప్రేమానురాగాలు ఉప్పొంగిన సంబరం ఇది. చిన్నకోడూరుకు చెందిన కనుగుల మల్లమ్మ–ఎల్లయ్య దంపతులకు ఏడుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. కుటుంబ పెద్దలు మల్లమ్మ, ఎల్లయ్యలు మృతి చెందగా, వారి కుమారుల పిల్లలు, వారి పిల్లలు ఇలా ఐదు తరాల కుటుంబీకులు ఆదివారం మండల పరిధిలోని పెద్దకోడూరు ఫంక్షన్‌హాలులో కలిశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సరదాగా గడిపారు. తాతా మనవళ్లు, మనవరాళ్లు, బాబాయి, పెద్దనాన్న, పిన్ని, పెద్దమ్మ అంటూ వరసలతో ఆత్మీయంగా పలకరించుకుంటూ ఉమ్మడి కుటుంబాల్లో లభించే సంతోషం, ఆనందాల్లో కలిగే అర్థాలను చక్కగా వివరించారు. మొత్తంగా 140 మంది కుటుంబ సభ్యులు అంతా ఒకే వేదికపై కలిశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హుస్నాబాద్‌లో 1989-90 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు

హుస్నాబాద్: పదో తరగతి 1989–90 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చౌరస్తా నుంచి మల్లెచెట్టు చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. ఆటా పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమణ బాబు, పిట్టల రమేష్, పద్మనాభం, పెట్టుగడి శ్రీనివాస్, బొలిశెట్టి దశరథం, బొలిశెట్టి సమ్మయ్య, థామస్, చాంద్‌పాషతోపాటు 200 మంది పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని వడ్లూరు, బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994–95లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

కొండపాక(గజ్వేల్): మండలంలోని సిర్సనగండ్ల హైస్కూల్లో చదివిన 2003–04 టెన్త్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని చిన్ననాటి ముచ్చట్లు గుర్తు చేసుకున్నారు. 21 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో సందడి చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మల్లేశం, రమణాచారి, రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బతుకు దెరువు, ఉద్యోగాల రీత్యా ఎక్కడెక్కడో స్థిర పడిన వారందరూ మళ్లీ ఒకచోట కలుసుకునే భాగ్యం దొరకడం అదృష్టమన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు బలరాం, యాదగిరి, ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, రమేశ్‌రావు, శ్రీనివాస్, పద్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకట్‌రెడ్డి, కిషన్,నాగరాజు, రాజు, సందీప్, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి, ఉమాదేవి, సరళ, మధుసూదన్‌రెడ్డి. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు



బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు



సిర్సనగండ్లలో 2003-04 బ్యాచ్ టెన్త్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

సంక్షిప్త వార్తలు

◆ **షబ్బే – బరాత్ ప్రత్యేక ఉపవాసాలు**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/మద్దూరు(హుస్నాబాద్): షబ్బే బరాత్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆదివారం ముస్లింలు ప్రత్యేక ఉపవాస దీక్ష చేపట్టారు. ముస్లింలు తమ కుటుంబంలో మరణించిన పెద్దలను తలుచుకుంటూ ప్రత్యేక నమాజ్ చేశారు. కుటుంబ సమేతంగా ఖురాన్ చదివారు. సోమవారం కూడా ఉపవాసం ఉండి నమాజ్ చేస్తారని మత పెద్దలు తెలిపారు.

◆ **మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి జాతీయ మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షుడిగా ఆదివారం నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు బద్దిపడిగ నర్సింహారెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల కమిటీ సభ్యులు యాసిన్, కృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు హర్షణీయం**

సిద్దిపేటజోన్: 317 జీవో ద్వారా చేపట్టిన ఉద్యోగుల విభజనలో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడంపై ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, కార్యదర్శి విక్రంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. క్యాడర్‌లో జూనియర్‌లు తమ సొంత జిల్లాలను వదిలి ఇతర జిల్లాలకు వెళ్లాల్సివచ్చిందని పేర్కొన్నారు. 317 జీవో అమలుతో సమస్యలను అధ్యయనం చేసి వెంటనే పరిష్కారం చూపాలన్నారు. మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

◆ **ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఎన్నిక**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పల పాండు రంగం గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి బాలవిఠల్, కోశాధికారిగా గంగిశెట్టి రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకుడిగా జిల్లా అధ్యక్షుడు కాచం నవీన్ కుమార్ వ్యవహరించారు.

◆ **ఆర్థిక సహాయం అందజేత**



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ కురుమ యువచైతన్య సమితి అధ్యక్షుడు ఐలయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఆదివారం కురుమ సంఘము రాష్ట్ర నాయకుడు నర్సింహ ఆధ్వర్యంలో క్షతగాత్రుడిని పరామర్శించి రూ.36 వేల నగదు అందజేశారు. ఆయన వెంట సంఘం నాయకుడు రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ రమేశ్ ఉన్నారు.